

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం



సోమవారం, 19 ఫిబ్రవరి 2024

## విలేకర్లు... ఫోటో జర్నలిస్టులపై దాడులు దురదృష్టకరం



శతఘ్ని న్యూస్: వైసీపీ పాలకులు, ఆ పార్టీ నేతలలో ఉన్న హింసాత్మక ధోరణులు రోజురోజుకీ ప్రబలుతున్నాయని జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ ఒక ప్రకటనలో ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో పాత్రికేయులపై దాడులు పెరుగుతున్నాయి. ఈ రోజు రాప్తాడులో వైసీపీ సభ దగ్గర ఉద్యోగ విధుల్లో ఉన్న ఫోటో జర్నలిస్ట్ శ్రీ కృష్ణపై ఆ పార్టీ మూకలు చేసిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాను. అక్కడ దాడి జరుగుతున్నా పోలీసులు నిలువరించకపోవడం దురదృష్టకరం. ఇప్పటికైనా పోలీసు ఉన్నతాధికారులు స్పందించి కఠిన చర్యలు తీసుకోవాలి. ఇటీవల గుంటూరు జిల్లా పెదకూరపాడులో ఇసుక మాఫియా గురించి వార్త రాసేందుకు వెళ్లిన విలేకరిపై తీవ్రంగా దాడికి పాల్పడ్డారు. ఈ ప్రభుత్వం వచ్చిన కొద్ది నెలలకే తునిలో ఓ విలేకరిని హత్య చేశారు. ఈ పాలనలో జర్నలిస్టులపై హింస పెరిగిపోతోంది. పాత్రికేయులను, మీడియా యాజమాన్యాలను కట్టడి చేసేలా జీవోలు తీసుకువస్తున్నారు. వైసీపీ వైఖరిని ప్రజాస్వామికవాదులందరూ ఖండించాలి అని జనసేనాని కోరారు.

## వైసీపీని గద్దె దించడానికి మరో రెండు నెలలు కష్టపడదాం

★ రాష్ట్రాన్ని బాగు చేసుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉంది
★ సినిమాలు విడుదలైనప్పుడే మనం మెగా ఫ్యాన్స్... మిగిలిన సమయంలో జన సైనికులం, వీర మహిళలం
★ వచ్చేది జనసేన- తెలుగుదేశం ఉమ్మడి ప్రభుత్వమే
★ మన ప్రభుత్వంలో సంక్షేమ పథకాలకు తాతలు, తండ్రుల పేర్లు కాకుండా మహనీయుల పేర్లు పెడదాం
★ అనకాపల్లిలో మెగా ఫ్యాన్స్ ఆత్మీయ సమావేశంలో జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ నాగబాబు



శతఘ్ని న్యూస్: దేశానికి స్వాతంత్ర్యం వచ్చాక- ఏ రాష్ట్రంలో కూడా వైసీపీ లాంటి చెత్త ప్రభుత్వాన్ని చూడలేదని జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ నాగబాబు గారు అన్నారు. ప్రజా ధనంతో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు తాతలు, తండ్రులు, తన పేర్లు పెట్టుకోవడం ఎంత వరకు సబబు అని ప్రశ్నించారు. వచ్చేది జనసేన- టీడీపీ ప్రభుత్వమేనని, ప్రజా ప్రభుత్వంలో ప్రజల కోసం జీవితాలను త్యాగం చేసిన మహనీయుల పేర్లను సంక్షేమ పథకాలకు పెడతామని హామీ ఇచ్చారు. అవినీతితో కుళ్లిపోయిన వైసీపీ సర్కార్ ను గద్దె దించి... రాష్ట్రాన్ని బాగు చేసుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని, మరో రెండు నెలలు అందరం కలిసికట్టుగా పనిచేస్తే వైసీపీ దుష్టపాలన నుంచి విముక్తి పొందవచ్చని అన్నారు. ఉత్తరాంధ్ర వెనకబాటుతనానికి రాజకీయ నాయకులే కారణమని, ఇక్కడి ప్రజల అమాయకత్వాన్ని ఆసరాగా తీసుకొని వేలకోట్లు దోచుకున్నారని అన్నారు. ఆదివారం విశాఖ ఉమ్మడి జిల్లా మెగా అభిమానుల ఆత్మీయ సమావేశం అనకాపల్లిలో జరిగింది. ఈ సందర్భంగా శ్రీ నాగబాబు గారు మాట్లాడుతూ... "ఉత్తరాంధ్ర ప్రాంతంలో అనేక సమస్యలు ఉన్నాయి. ఒకవైపు జీవనదులు ప్రవహిస్తోన్నా రైతులకు సాగు నీరు అందడం లేదు. చక్కెర పరిశ్రమలు మూతపడి రైతులు, కార్మికులు రోడ్డున పడ్డారు. చాలా గ్రామాల్లో తాగు నీరు అందడం లేదు. కాలుష్యం ప్రాణాలు కబళిస్తోంది. యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేక వలసలు వెళ్లిపోతున్నారు. ఇక్కడి రాజకీయ నాయకులకు భూములు కబ్జా చేయడంలో ఉన్న శ్రద్ధ ప్రజా సమస్యలను పరిష్కరించడంలో లేదు. మన ప్రాంతాన్ని మనమే బాగు చేసుకోవాలి. మన ప్రజల బాగోగులు మనమే చూసుకోవాలి. ఉత్తరాంధ్ర వెనుకబాటు తనాన్ని తరిమికొట్టేందుకు ప్రతి ఒక్కరు నడుం బిగించి ముందుకు రావాలి.

* ఎంత ఆక్రమించుకున్నా... చివరకు కావాల్సింది ఆరు అడుగులే

వైసీపీలో చాలా మంది నాయకులు భూ కబ్జాలకు పాల్పడుతున్నారు. అనకాపల్లి ఎమ్మెల్యే, ఐ.టి.శాఖ మంత్రి కూడా వందల కోట్లు విలువ చేసే విసన్నపేట భూములను కబ్జా చేశారనే ఆరోపణలు ఉన్నాయి. ఈ భూమి నాది అని విర్రవీగే ప్రతి ఒక్కరు గుర్తు పెట్టుకోవాల్సింది ఏమిటంటే... భూమికి మనం చెందుతాము కానీ... మనకి ఎప్పుడు భూమి చెందదు. మనం పోయిన తరువాత ఇదే భూమి ఇంకొకడి సొంతం అవుతుంది. వందల ఎకరాలు ఆక్రమించుకున్నా... మనం చనిపోయాకా మనకు కావాల్సింది మాత్రం 6 అడుగుల భూమే. పేద ప్రజల కడుపులు కొట్టి కొల్లగొట్టిన వేల కోట్లతో ప్రశాంతంగా జీవించలేరు. జనసేన- టీడీపీ ప్రభుత్వం వచ్చాక భూములు దోచుకున్న రాంబందులను న్యాయస్థానాల్లో నిలబెట్టి శిక్ష పడేలా చేస్తాం.

* భవిష్యత్తు ఉన్న పార్టీ జనసేన

రాష్ట్రంలో భవిష్యత్తు ఉన్న ఏకైక పార్టీ జనసేన పార్టీ. రాష్ట్ర రాజకీయాలను మలుపు తిప్పగల సత్తా జనసేన పార్టీకే ఉంది. 25 ఏళ్ల రాజకీయాలను ఊహించుకుంటే కనిపించే ఒకే ఒక్క నాయకుడు శ్రీ పవన్ కళ్యాణ్ గారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం బాగుపడాలి అంటే శ్రీ పవన్ కళ్యాణ్ గారి లాంటి నిజాయతీపరుడైన నాయకుడికి మనం అండగా నిలబడాలి. ఆయనకు పదవులు, డబ్బుపై ఆశ లేదు.. ప్రజల జీవన ప్రమాణాలు మార్చాలన్న ఆకాంక్ష తప్ప. కష్టపడి సంపాదించిన సొమ్మును సైతం ప్రజల కోసం ఖర్చు చేస్తున్న ఏకైక నాయకుడు శ్రీ పవన్ కళ్యాణ్ గారు. 2019 సార్వత్రిక ఎన్నికల్లో పరాజయం తరువాత కూడా పట్టువదలకుండా ప్రజల సమస్యలపై యుద్ధం చేస్తున్నారు. భవన నిర్మాణ కార్మికులు, మత్స్యకారులు, రాజధాని రైతుల సమస్యలపై పోరాడారు. రాజకీయ నాయకుడు అనే వాడు ఎలక్షన్ కోసం పోరాడతాడు. శ్రీ పవన్ కళ్యాణ్ వంటి గొప్ప నాయకుడు ముందు తరాల భవిష్యత్తు కోసం పోరాటం చేస్తారు. తెలుగుదేశం పార్టీతో జనసేన పొత్తు పెట్టుకోవడానికి బలమైన కారణం ఉంది. ప్రతీ యుగంలో దేవుళ్లు కన్నా రాక్షసులకు కాస్త శక్తి ఎక్కువగా ఉంటుంది. రాక్షసులను వధించి ధర్మాన్ని నిలబెట్టడానికి ప్రతీ యుగంలో కొంతమంది వ్యక్తులు పుడతారు. త్రేతాయుగంలో శ్రీరాముడు, ద్వాపరయుగంలో శ్రీ కృష్ణుడు పుట్టినట్లు... కలియుగంలో వైసీపీ దుష్టపాలనను అంతమొందించడానికి శ్రీ పవన్ కళ్యాణ్ గారు వచ్చారు. ఆయనకు అండగా నిలబడి దుష్ట వైసీపీని ఇంటికి పంపించే వరకు మనందరం కలిసికట్టుగా పోరాటం చేయాలి. పార్టీ కోసం కష్టపడిన ప్రతి ఒక్కరికి తగిన గుర్తింపు వస్తుంది. రాజకీయంగా ఉన్నత స్థానాలకు ఎదుగుతారు. మన హీరో సినిమా వచ్చినప్పుడు మాత్రమే మనం మెగా ఫ్యాన్స్... రాజకీయాలకు వచ్చే సరికి మనమంతా జనసైనికులం, వీరమహిళలమని గుర్తుంచుకోవాలని" అన్నారు.



* నూకాలమ్మ, గౌరీపరమేశ్వర్లను దర్శించుకున్న శ్రీ నాగబాబు

ఉత్తరాంధ్ర ప్రజల ఆరాధ్య దైవం అనకాపల్లి శ్రీ నూకాలమ్మ, శ్రీ గౌరి పరమేశ్వర్ల ఆలయాలను శ్రీ నాగబాబు గారు దర్శించుకున్నారు. ఆలయ సిబ్బంది శ్రీ నాగబాబు గారికి ఘన స్వాగతం పలికారు. రెండు ఆలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజలు అనంతరం వేద పండితులు అమ్మవారి చిత్రపటాన్ని బహుకరించి, తీర్థప్రసాదాలను శ్రీ నాగబాబు గారికి అందించారు.

SRI TV
# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

సోమవారం, 19 ఫిబ్రవరి 2024




# ఘనంగా కావలి జనసేన పార్టీ కార్యాలయ ప్రారంభం



శతఘ్ని న్యూస్: నెల్లూరు జిల్లా కావలి నియోజకవర్గం జనసేన పార్టీ నూతన కార్యాలయాన్ని జనసేన పార్టీ జాతీయ మీడియా అధికార ప్రతినిధి వేములపాటి అజయ్ కుమార్ మరియు కావలి నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జ్ అళహరి సుధాకర్ ఘనంగా ప్రారంభించడం జరిగింది. కావలి పట్టణంలో జెండా చెట్టు దగ్గర నుంచి సుమారు మూడు కిలోమీటర్ల పైన జనసైనికులు మరియు వీర మహిళలతో బైక్ ర్యాలీ నిర్వహించారు, అనంతరం కావలి జనసేన పార్టీ నియోజకవర్గ నూతన కార్యాలయం ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా పాల్గొని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన జనసేన పార్టీ పోలిట్ బ్యూరో సభ్యులు అర్హమ్ ఖాన్, అజయ్ కుమార్ గారు ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నెల్లూరు జిల్లా అధ్యక్షులు మనుక్రాంత్ రెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి అరుణ, రాష్ట్ర కార్యదర్శి తాతంశెట్టి నాగేంద్ర, జనసేన ఎన్నారై ఆస్ట్రేలియా కో-ఆర్డినేటర్ కోలికొండ శశిధర్, ఆత్మకూరు నియజకవర్గ ఇంచార్జి నలిశెట్టి శ్రీధర్, కడప నియోజకవర్గ ఇన్చార్జి సుంకర శ్రీనివాస్, నెల్లూరు జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్, తెలంగాణ నాయకులు సురేష్ రెడ్డి, రవీందర్ రెడ్డి మరియు జనసేన పార్టీ నాయకులు, జనసైనికులు వీర మహిళలు, కావలి పట్టణం నందు భారీ ఎత్తున ర్యాలీలో పాల్గొని జనసేన పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.







## నూరుకుర్తి శ్రీనివాస్ కి ట్రై సైకిల్ అందజేసిన పంతం నానాజీ

శతఘ్ని న్యూస్: కాకినాడ రూరల్ మండలం, కొవ్వాడ గ్రామానికి చెందిన దివ్యాంగులు నూరుకుర్తి శ్రీనివాస్ కి కాకినాడ గొడరిగుంట జనసేన పార్టీ రూరల్ కార్యాలయం వద్ద తదేకం ఫౌండేషన్ వారి సహకారంతో ఏర్పాటు చేసిన ట్రై సైకిల్ ని జనసేన పార్టీ రాష్ట్ర పిఏసి సభ్యులు మరియు కాకినాడ రూరల్ ఇంచార్జ్ పంతం నానాజీ అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తదేకం ఫౌండేషన్ ప్రతినిధి చావ్వకుల సందీప్, తెలుగుదేశం నాయకులు రాందేవు సీతయ్య దొర, జనసేన నాయకులు, కరెడ్ల గోవింద్, తోట వేణు, గుమ్మడి వీరబాబు, జీని శ్రీను, మాగపు మహేష్ తదితరులు పాల్గొన్నారు.



## ఎన్నికల కార్యక్రమాల నిర్వహణ రాయలసీమ కమిటీ సభ్యులకు సన్మానం



శతఘ్ని న్యూస్: రాయచోటి, జనసేన పార్టీ 2024 ఎన్నికల కార్యక్రమాల నిర్వహణ రాయలసీమ కమిటీ సభ్యులను రాయచోటి జనసేన పార్టీ సమన్వయకర్త మయాన మహమ్మద్ అలీ ఖాన్ మరియు చిరంజీవి యువత అధ్యక్షులు చిన్నారి జయరాం ఘనంగా సన్మానించడం జరీగంది. జనసేన పార్టీ 2024 ఎన్నికల కార్యక్రమాల నిర్వహణ రాయలసీమ జోన్ 1 కమిటీ కో- కన్వీనర్ గా పంద్రా రంజిత్ కుమార్ ని మరియు కమిటీ సభ్యులుగా రాజంపేట నియోజవర్గానికి చెందిన గుగ్గిళ్ళ నాగార్జున, శ్రీనివాసులుని నియమించిన సందర్భంగా రాయచోటి కొత్తపేటలో రాయచోటి జనసేన పార్టీ సమన్వయకర్త మయాన మహమ్మద్ అలీ ఖాన్, చిరంజీవి యువత చిన్నారి జయరాం ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాయచోటి మండల టిడిపి నాయకులు భాను గోపాల్ రాజు, రవి నాయక్, రాజశేఖర్, నీతి రమేష్, నేతి వెంకటేష్, గుగ్గిళ్ళ వెంకటేష్, వీరేంద్ర, బాలాజీ, నరసింహ, టిడిపి నాయకులు, జనసేన నాయకులు పాల్గొన్నారు.

## మనుబోలు గణపతి ఆధ్వర్యంలో జనసేనలో చేరిన మత్స్యకార యువత



శతఘ్ని న్యూస్: నెల్లూరు జిల్లా,సర్వేపల్లి నియోజకవర్గం, ముత్తుకూరు మండలంలోని, నేలటూరు పాలెం గ్రామంలో, జనసేన పార్టీ ముత్తుకూరు మండల అధ్యక్షుడు మనుబోలు గణపతి ఆధ్వర్యంలో మండల కార్యదర్శి కోడి మణికంఠ సమక్షంలో జనసేన పార్టీలో గ్రామ మత్స్యకార యువత చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షుడు మనుబోలు గణపతి మాట్లాడుతూ ఈ గ్రామాన్ని 2009 లో తరలిస్తారని హామీ ఇంత వరకు ఇచ్చిన హామీలు జరగకపోగా, ఇప్పటి వరకు తరలించలేదు. పవర్ ప్లాంట్ ఏర్పడడం వల్ల మత్స్యకార జీవనోపాధి కోల్పోయింది. స్థానికులకు ఉపాధి లేక, యువతకు ఉద్యోగాలు లేక జీవనాధారం స్తంభించింది. సర్వేపల్లి నియోజకవర్గంలో రానున్న సార్వత్రిక ఎన్నికలలో పొత్తులో భాగంగా జనసేన-టీడీపీ, ఉమ్మడి అభ్యర్థిని గెలిపించుకొని ఉమ్మడి ప్రభుత్వాన్ని స్థాపించుకుందాం, మన గ్రామ యువతకు ఉపాధి కల్పించుకుందాం అని తెలియజేసి పార్టీ కండువా కప్పి జనసేన పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది.

## జనసేన-టిడిపి ప్రజావేదిక




శతఘ్ని న్యూస్: కళ్యాణదుర్గం, బ్రహ్మసముద్రం మండలం, కళ్యాణదుర్గం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ ఉమామహేశ్వరనాయుడు ఆధ్వర్యంలో బ్రహ్మసముద్రం మండల కేంద్రంలో బాబు షూరిటీ-పవన్ గ్యారెంటీ ముగింపు కార్యక్రమంలో భాగంగా జనసేన-టిడిపి ప్రజావేదికను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి టిడిపి ముఖ్య నేతల ఆహ్వానం మేరకు మరియు కళ్యాణదుర్గం నియోజకవర్గం జనసేన-టిడిపి పాయింట్ ఆఫ్ కాంటాక్ట్ పర్సన్ బాల్యం రాజేష్ సూచనలతో బ్రహ్మసముద్రం మండలం జనసేన పార్టీ తరపున మండల అధ్యక్షులు అంజినేయులు, మండల ఉపాధ్యక్షులు రాయుడు, మండల ప్రధాన కార్యదర్శులు గోవిందు, మండల కార్యదర్శులు క్యాతన్న, జనసేన కార్యకర్త తలారి బొమ్మేష్ మరియు జనసైనికులు పాల్గొనడం జరిగింది.

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

సోమవారం, 19 ఫిబ్రవరి 2024




## ఉత్తుత్తి దత్తత – నారాయణస్వామి ఎజెండా: డా.యుగంధర్ పొన్న

శతఘ్ని న్యూస్: గంగాధర్ నెల్లూరు నియోజకవర్గం, పెనుమూరు మండలం, చిప్పారపల్లి పంచాయతీ, నాలుగున్నర సంవత్సరాల క్రితం ఉపముఖ్యమంత్రి నారాయణస్వామి దత్తత తీసుకున్న గ్రామమైన పాళెం యానాది కాలనీని జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఇంచార్జ్ డాక్టర్ యుగంధర్ పొన్న, జనసేన నాయకులతో కలిసి సందర్శించారు. యుగంధర్ మాట్లాడుతూ ఉపముఖ్యమంత్రి నారాయణస్వామి వెళ్లిన అనేక గ్రామాల్లో ఈ గ్రామాన్ని దత్తత తీసుకుంటున్నానని ఉత్తుత్తి వాగ్దానం చేసి, చివరికి ఆ గ్రామాన్ని పట్టించుకొనే దాఖలాలు కనపడటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. 2019 ఎన్నికల్లో జేజేలు పలికిన ప్రజలే, నేడు ఉపముఖ్యమంత్రి నారాయణస్వామిని ఓడించడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. అధికారాన్ని చేపట్టిన తర్వాత దత్తత తీసుకుంటానని చెప్పిన పాళెం యానాది కాలనీ, పాళెం గ్రామాలను అభివృద్ధి చేయకుండా, రోడ్లు వేయకుండా, మౌలిక వసతులు కల్పించకుండా ఇంతవరకు ఆ గ్రామాలను ఉపముఖ్యమంత్రి నారాయణస్వామి సందర్శించలేదని ఏద్దేవా చేసారు. ఒక గ్రామాన్ని కూడా అభివృద్ధి చేయలేని ఇలాంటి వ్యక్తి, పెనుమూరు మండలాన్ని, అదేవిధంగా నియోజకవర్గాన్ని ఏ విధంగా అభివృద్ధి చేస్తాడని ప్రశ్నించారు. ముమ్మాటికి నారాయణస్వామి వల్ల ఈ నియోజకవర్గానికి ఒరిగేదేమీ లేదని తెలిపారు. నారాయణస్వామి కుటుంబభివృద్ధి కోరుకునేవారని, ఆయనకు నియోజకవర్గ అభివృద్ధికి గిట్టదని ఆగ్రహం వ్యక్తం చేసారు. దయచేసి నియోజకవర్గాల్లో ఉన్న ప్రజలు ఎవరు నారాయణస్వామికి ఓటు వేయొద్దని విజ్ఞప్తి చేశారు. 2024 ఎన్నికల్లో పవన్ కళ్యాణ్ ముఖ్యమంత్రి అయిన వెంటనే పాళెం యానాది కాలనీ, పాళెం గ్రామాన్ని దత్తత తీసుకొని అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. అంత మాత్రమే కాదు పెనుమూరు మండలాన్ని తలమానికంగా తయారు చేస్తామని, అంగరంగ వైభవంగా తీర్చిదిద్దుతామని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ గ్రామంలో ఉన్న ప్రజలకు ఉపముఖ్యమంత్రి నారాయణస్వామి క్షమాపణ చెప్పాలని కోరారు. ప్రజల ఆగ్రహానికి తప్పకుండా గురి అవుతావని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెనుమూరు మండల అధ్యక్షులు శ్రీనివాసులు, ఉపాధ్యక్షులు రామకృష్ణ, కార్యదర్శులు శేఖర్, నాగేంద్ర, సంయుక్త కార్యదర్శి రాజు, జనసైనికులు రాజు, పాలసముద్రం మండల అధ్యక్షులు లతీష్, నియోజకవర్గ యువజన ప్రధాన కార్యదర్శి అన్నామలై, కార్వేటి నగరం మండల ప్రధాన కార్యదర్శి రుద్ర, జిల్లా సంయుక్త కార్యదర్శి రాఘవ, పెనుమూరు మండల ఉపాధ్యక్షురాలు రేణుక పాల్గొన్నారు.



## శ్రీ సత్తమ్మ తల్లి మహోత్సవాలలో పాల్గొన్న పితాని



శతఘ్ని న్యూస్: ముమ్మిడివరం, ఐ.పోలవరం మండలం పోలవరం గ్రామంలో శ్రీ సత్తమ్మ తల్లి అమ్మవారి జాతర మహోత్సవాలలో రాష్ట్ర జనసేన పార్టీ పిఎసి సభ్యులు మరియు ముమ్మిడివరం నియోజకవర్గ ఇంచార్జ్ పితాని బాలకృష్ణ పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో దూడల స్వామి, రాయపురెడ్డి బాబీ, దేవు రాంబాబు, పితాని రాజు, పెన్నాడ శివ, వంగా సీతారాం, గనిశెట్టి శివ, మహాదశ వీర మణికంఠ, గేదెల స్వరూప్, తోలేటి గోపి తదితరులు పాల్గొన్నారు.

## రథసప్తమి వేడుకలలో పాల్గొన్న అతికారి దినేష్




శతఘ్ని న్యూస్: రాజంపేట, రథసప్తమి సందర్భంగా రాజంపేట నియోజకవర్గం నందలూరు మండలం కుంపినీపురం గ్రామంలో జరుగుతున్న శ్రీశ్రీశ్రీ భోగాంజనేయ స్వామి బ్రహ్మోత్సవాలకి ఉత్సవ కమిటీ మరియు నూకినేనిపల్లె పంచాయతీ జనసైనికుల అహ్వానం మేర ముఖ్యఅతిథిగా రాజంపేట జనసేన పార్టీ సమన్వయ అతికారి దినేష్ పాల్గొనడం జరిగింది. స్వామి వారి బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆదివారం జరుగుతున్న రథోత్సవ ఉత్సవంలో పాల్గొన్న అతికారి దినేష్ ని జనసేన నాయకులు, జనసైనికులు, గ్రామ ప్రజలు ఆడుగడుగునా శాలువలు కప్పి పూలు చల్లుతు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా వీరాంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయంలో అతికారి దినేష్ కి సన్మానం చెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కొట్టే శ్రీహరి, గుగ్గిళ్ళ నాగర్జన, ఉపేంద్ర, పోలిశెట్టి శీనువాసులు, మస్తాన్ రాయల్, గురివిగారి వాసు, వినయ్ స్థానిక జనసేన నాయకులు వీర మహిళలు జనసైనికులు భారీగా పాల్గొన్నారు.



# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

సోమవారం, 19 ఫిబ్రవరి 2024


## చల్లమ్మకు మనోధైర్యాన్నిచ్చిన శ్రీమతి లోకం మాధవి



శతఘ్ని న్యూస్: నెల్లిమర్ల, నెల్లిమర్ల టౌన్ లోని 11 వ వార్డులో చల్లమ్మ అనే వృద్ధురాలు తన రెక్కల కష్టంతో జీవనోపాధి కొనసాగిస్తూ చిన్న పూరి గుడిసెలో తాను ఒక్కటై జీవితం గడుపుతూ ఉండగా ఆ ప్రాంత వాసులు తన కష్టాలను చూసి నెల్లిమర్ల నియోజకవర్గం జనసేన పార్టీ ఇన్చార్జి శ్రీమతి లోకం మాధవికి తెలియజేయగా, విషయం తెలుసుకున్న మాధవి ఆ వృద్ధురాలికి రూపాయలు 12,000/- ఆర్థిక సహాయం అందజేసి, తాను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని ఆ మహిళకి ఆత్మస్థైర్యాన్ని నింపి, జనసేన-తెలుగుదేశం ఉమ్మడి ప్రభుత్వం రాగానే తనకి పక్కా ఇల్లు మంజూరు అయ్యేలా తాను చొరవ తీసుకుంటానని శ్రీమతి లోకం మాధవి ఆ వృద్ధురాలికి తెలియజేశారు. ఈ సందర్భంగా చల్లమ్మ మాట్లాడుతూ ఎన్నో ఏళ్ళు గడుస్తున్నా తమని పట్టించుకునే నాధుడే లేడని ఏ ఒక్క ప్రభుత్వం తమ వైపు చూడలేదని మాధవి నా గురించి తెలుసుకొని ఆర్థిక సాయం అందించి నాకు అండగా నిలిచినందుకు ఎంతో కృతజ్ఞతలు తెలిపారు.

## ఆగవేలి గ్రామంలో ఘనంగా జనసేన జెండా ఆవిష్కరణ

శతఘ్ని న్యూస్: పత్తికొండ నియోజకవర్గం కృష్ణగిరి మండలం ఆగవేలి గ్రామంలో పులి శేఖర్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జనసేన జెండా ఆవిష్కరణ జరిగింది. ముఖ్య అతిథులుగా జనసేన పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త సిజి రాజశేఖర్, ఎమ్మిగనూరు నియోజకవర్గ సమన్వయకర్త శ్రీమతి రేఖ జవాజి కర్నూల్ సమన్వయకర్త షేక్ హర్షద్, పాల్గొన్నారు. తదనంతరం ఏర్పాటు చేసిన సభలో పాల్గొన్న జనసేన పార్టీ నాయకులు సిజి రాజశేఖర్, హర్ష, రేఖ జవాజి అలాగే తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు శ్రీరాములు తెలుగు యువత అధ్యక్షుడు రఫీ మాజీ సర్పంచులు వెంకటేశ్వర్లు సోమలింగ గౌడ్ బ్రహ్మయ్య సంగాల మాదన్న మల్లేష్ చిన్న వెంకటేశ్వర్లు, అధ్యక్షతన జనసేన తెలుగుదేశం పార్టీల ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జనసేన పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త సిజి రాజశేఖర్ మాట్లాడుతూ, రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి దేనికి సిద్ధమన్నారు, మీరు ఓడిపోవడానికి సిద్ధం మేము గెలవడానికి సిద్ధం, మీరు పోలవరం రాజధాని కట్టలేక పోయారు, అధికారంలోకి వచ్చిన తర్వాత మేము కట్టడానికి సిద్ధం, అలాగే పత్తికొండ ఎమ్మెల్యే శ్రీదేవి ఒక సభలో ఉద్దేశించి ప్యాకేజీ పవన్ కళ్యాణ్ వాళ్లు కూడా మమ్మల్ని విమర్శించే వాళ్ళ అంటున్నారు, మేము ఒకటే సమాధానం చెబుతున్న ఎమ్మెల్యేకి, మీకు చేతనైతే పవన్ కళ్యాణ్ ప్యాకేజీ తీసుకున్నట్లు నిరూపిస్తే మేము రాజకీయాల నుంచి వైదొలుగుతాం, మీరు నిరూపించ లేకుంటే ఎమ్మెల్యే పదవికి రాజనం చేసి ఇంట్లో కూర్చుంటారా అని సవాలు చేశారు. అలాగే అవగాహన లేదు అంటున్నారు, నియోజకవర్గంలో ఏ విషయములోనైనా మేము సిద్ధం చెప్పడానికి సిద్ధంగా ఉన్నాం మీరు సిద్ధమా అన్నారు, ఎమ్మిగనూరు ఇన్చార్జ్ రేఖ జవాజి గారు మాట్లాడుతూ, తెలుగుదేశం జనసేన పార్టీ నాయకులు అన్నదమ్ములుగా కలిసి మెలిసి పనిచేయాలని ఎలాంటి విభేదాలు లేకుండా కలిసి పని చేద్దాం అధికారాన్ని స్థాపిద్దాం అన్నారు, కర్నూలు ఇంచార్జ్ అర్షద్ మాట్లాడుతూ, రాష్ట్రంలో ఎలాంటి అభివృద్ధి చేయలేని చేతగాని సీఎం జగన్ రెడ్డి అన్నారు. వీరికి పరిపాలన చేయడం చేతకాక పోవడం వల్ల ఈరోజు ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని అన్నారు, స్థానిక ఎమ్మెల్యేకు నియోజకవర్గంలో సరైన అవగాహన లేదన్నారు, సరైన అవగాహన ఉండి ఉంటే, నియోజవర్గం నుంచి వేరే రాష్ట్రాలకు వలసలు వెళ్లేవారు కాదని, నియోజకవర్గ ప్రజలకు సరైన ఉపాధి కల్పించలేక పోయింది అన్నారు. టిడిపి క్రిష్ణగిరి మండల అధ్యక్షుడు, శ్రీరాములు మాట్లాడుతూ, పవన్ కళ్యాణ్ గారు ఎంతో ఉన్నతమైన వ్యక్తి, టిడిపి కష్టకాలంలో ఉన్నప్పుడు, చెయ్యి కలిపి టిడిపి నాయకులకు అండదండగా నిలిచిన వ్యక్తి, కావున మేము ఎల్లప్పుడూ జనసేన పార్టీ నాయకులకు ఎల్లప్పుడూ అండదండగా ఉంటామని, 2024లో జనసేన టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని, పత్తికొండ నియోజకవర్గంలో ఉమ్మడి అభ్యర్థి గెలుపు తథ్యము అని అన్నారు. తెలుగు యువత అధ్యక్షుడు రఫీ మాట్లాడుతూ, రాష్ట్రంలో రాక్షస రాజ్యం నడుస్తుంది, ఈ రాష్ట్రంలో నుంచి వైసీపీ ప్రభుత్వాన్ని గద్దె దించడానికి ప్రజల సిద్ధంగా ఉన్నారని, ఒక్క ఛాన్స్ అని చెబితే, ప్రజలు గుడ్డిగా నమ్మి ఓటు వేశారు, ఇప్పుడు ప్రజలకు అర్థమైంది జగన్ పోవాలి రాష్ట్రం బాగుండాలి, అనే ఆలోచనలో ఆంధ్రప్రదేశ్ ప్రజలు ఉన్నారని అన్నారు. బోయ గోవిందు అధ్యక్షతన ఈ సమావేశం జరిగింది, ఈ కార్యక్రమంలో పాల్గొన్న జనసేన పార్టీ నాయకులు బాలు, బాబ్జి, రామచంద్ర, నాగేశ్వరరావు, తిరుపాల్, చిరంజీవి, మొదలాగు జనసేన పార్టీ నాయకులు టిడిపి నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## గంపల శ్రీను కుటుంబానికి మనోధైర్యాన్నిచ్చిన బొర్రా



శతఘ్ని న్యూస్: సత్తెనపల్లి నియోజకవర్గం, సత్తెనపల్లి మండలం భృగుబండ గ్రామ వాస్తవ్యులు గంపల శ్రీను పెద్ద ఖర్మ సందర్భంగా వారి చిత్ర పటానికి సత్తెనపల్లి నియోజకవర్గ సమన్వయకర్త బొర్రా వెంకట అప్పారావు పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది. అలాగే కుటుంబ సభ్యులను పరామర్శించి, కుటుంబ సభ్యులకు 20 వేల రూపాయలను ఆర్థిక సహాయం చేయడం జరిగినది. వారితో పాటు మండల నాయకులు, గ్రామ నాయకులు, కార్యకర్తలు వారి వెంట ఉన్నారు.

## ఏనుగులు ధ్వంసం చేసిన పంటలను పరిశీలించిన ఏపీ శివయ్య



శతఘ్ని న్యూస్: ఐరాల మండలం, వేదగిరివారిపల్లి పంచాయతీ, గూబలవారిపల్లి గ్రామానికి చెందిన చెల్లే కోటీశ్వరయ్య, శివకుమార్, సుబ్రమణ్యం, పద్మనాభం, చంద్రమణి, గురవయ్య, వర్దం కోటి తదితర రైతులకు చెందిన మామిడి, వరి, కొబ్బరి, అరటి పంటలను ఏనుగుల గుంపు శనివారం రాత్రి ద్వంసం చేయగా సదరు పంటలను ఆదివారం జనసేన పార్టీ ఉమ్మడి చిత్తూరు జిల్లా కార్యదర్శి ఏపీ శివయ్య పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఏడాది కాలంలో పలు మార్లు ఏనుగులు పంటపొలాలను ద్వంసం చేయగా బాధిత రైతులు పంట నష్ట పరిహారం కొరకు ప్రభుత్వానికి ధరఖాస్తులు చేసి సంవత్సర కాలం పూర్తయినా నేటికీ పరిహారం చెల్లించకుండా బాధిత రైతులను ఆదుకోవడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని అన్నారు . రైతే రాజు, దేశానికి రైతే వెన్నుముఖ అని గొప్పలు చేప్పే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రైతుల సమస్యలును గాలికొదిలేశారనడానికి ఈ ఘటనలు నిలువెత్తు నిదర్శనం అన్నారు. ఏనుగుల దాడిలో పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి ఇరవైవేల రూపాయలు నష్టపరిహారం చెల్లించి రైతులను ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా సంబంధిత అధికారులు తగు చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఐరాల మండల అధ్యక్షులు కే పురుషోత్తం మరియు మండల కార్యదర్శి గూడేలు త్యాగరాజులు మరియు మాజీ వార్డు సభ్యులు గూడేలీ చంద్రమౌళి మరియు చెల్లె శివకుమార్ మరియు చెల్లె హరిప్రసాద్ గ్రామస్తులు జనసైనికులు పాల్గొన్నారు.


## క్రియాశీలక సభ్యునికి వాసగిరి భరోసా



శతఘ్ని న్యూస్: గుంతకల్, కసాపురం గ్రామం, జనసేన పార్టీ క్రియాశీలక సభ్యుడు సత్తి కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో కర్నూల్ హాస్పిటల్ నందు సర్జరీ చేయించుకుని అనంతరం ఇంటికి వచ్చిన విషయాన్ని తెలుసుకున్న గుంతకల్ నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయకర్త వాసగిరి మణికంఠ వారి ఇంటికి వెళ్లి తనను వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యంగా ఉండాలని ఏ ఆపద వచ్చినా జనసేన పార్టీ మీకు అండగా ఉంటుందని భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా కార్యక్రమాల నిర్వహణ కమిటీ సభ్యులు పవర్ శేఖర్, సీనియర్ నాయకులు సుబ్బయ్య, మల్లికార్జున, కత్తుల వీధి అంజి, అమర్, అనిల్ కుమార్, శ్రీకృష్ణ, లారెన్స్ తదితరులు పాల్గొన్నారు.

# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

సోమవారం, 19 ఫిబ్రవరి 2024






## ఘనంగా జనసేన జెండా ఆవిష్కరణ




శతఘ్ని న్యూస్: బొబ్బిలి నియోజకవర్గం తెర్లాం మండలం గొలుగువలస గ్రామంలో నాయకులు ఆదినారాయణ, కిరణ్, శంకర్, గ్రామ జనసైనికులు ఆధ్వర్యంలో మండల పార్టీ అధ్యక్షులు మరడాన రవి అధ్యక్షతన ఆదివారం ఘనంగా జెనసేన పార్టీ జెండా ఆవిష్కరణ చేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి జనసేన పార్టీ పీఏసీ సభ్యులు శ్రీమతి పడాల అరుణ, జనసేన పార్టీ రాష్ట్ర కార్య నిర్వహణ కార్యదర్శి బాబు పాలూరు, సమన్వయకర్త గిరడ అప్పల స్వామి, పలువురు నియోజకవర్గ ఇంచార్జిలు పాల్గొన్నారు, పడాల అరుణమ్మ మాట్లాడుతూ జనసేన పార్టీని గ్రామస్థాయిలో బలోపేతం చేసేందుకే జెండా ఆవిష్కరణ చేస్తున్నట్లు తెలిపారు, ప్రజా సమస్యలు ఏవైనా ఉన్నట్లయితే గ్రామంలో ఉన్న జనసేన నేతలకు తెలియజేసినట్లయితే వాటి పరిష్కారం కోసం పోరాడుతామన్నారు, జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం రాష్ట్రాన్ని అంధకారంలోకి నెట్టేసిందని, ప్రజలందరూ వచ్చే ఎన్నికల్లో జనసేన + టీడీపీ ఉమ్మడి అభ్యర్థికి గెలిపించాలని పిలుపునిచ్చారు, జనసైనికులు పై ఆక్రమ కేసులు పడితే ఎదురుకునేందుకు పార్టీ సిద్ధంగా ఉందని భరోసా ఇచ్చారు, రాష్ట్ర కార్యక్రమాల నిర్వహన కార్యదర్శి కార్యదర్శి బాబు పాలూరు మాట్లాడుతూ జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఆపడానికి ఎన్నో విధాలుగా అడ్డంకులు సృష్టించినా, ధైర్యంతో ముందుకు వచ్చినటువంటి జనసేనకులకు పార్టీ పూర్తిస్థాయిలో అండగా ఉంటుందని, రాజకీయ నాయకులకు మీఓట్లు, మీ మీ పిల్లల కావాలి కానీ, మన పిల్లలు మాత్రం రాజకీయ నాయకులుగా ఎదుగుతామంటే ఎన్నో అడ్డంకులు సృష్టిస్తున్నారని మహిళలకు వివరించారు, ఓటు అనేది ప్రజాక్షేత్రం లో ఎంతో విలువైనదని, ఎంతోమంది మేధావులను అధికారం నుంచి ప్రజలు దూరం పెట్టారని, ప్రస్తుత పరిస్థితిలో యువత వోటింగ్ చాలా అవసరమని, వారికి గౌరవం చేసుకోవలిసిన అవసరం రాజకీయ పార్టీలకు ఉందని తెలిపారు, జనసేన – టీడీపీ ఉమ్మడి ప్రభుత్వంలో ఏర్పడ్డక గొలుగు వలస గ్రాములో త్రాగు నీటి సమస్యను, పార్టీలకు అతీతంగా అర్హులకు ప్రభుత్వ ప్రయోజనాలు అందిస్తామని తెలిపారు, గ్రామంలో ప్రజలకు ఉపయోగ కార్యక్రమాలు చేయడానికి యువత ముందుకు వస్తే, ఎన్నో అడ్డంకులు సృష్టిస్తున్నారని, సొంత నిధులతో రచ్చబండ ని ఏర్పాటు చేస్తామని జనసైనికులు ముందువస్తే లేనిపోని అడ్డంకులు పెడుతున్నారని, ఈ విషియాన్ని గ్రామ ప్రజలు ఆలోచన చేయాలనీ, జనసేన పార్టీని ఆదరించాలని కోరారు. గ్రామంలో ఎటువంటి సమస్యలు వున్నా పార్టీ దృష్టికి తీసుకొని వస్తే వాటి పరిస్కారం కోసం పోరాటం చేస్తామని తెలిపారు, ఆక్రమ కేసులతో బయపెట్టాలని చుస్తే తాట తీస్తామని హెచ్చరించారు. రాజకీయాలు రాబోయే ఎన్నికల్లో జనసేన టిడిపి పార్టీ ఉమ్మడి అభ్యర్థిని గెలిపించుకోవాల్సిన బాధ్యత అందరి పైన ఉందని పిలుపు నిచ్చారు, పవన్ కళ్యాణ్ నిర్ణయం రాష్ట్ర భావిసత్తుకు ఎంతో అవసరమని, జనసైనికులు, తెలుగుదేశం నాయకులు ఆ నిర్ణయాన్ని గౌరవించి కలసి, పొత్తును ప్రజల్లోకి తీసుకెళ్లాలని దిశా నిర్దేశం చేసారు. ఈ కార్యక్రమంలో బొబ్బిలి నియోజకవర్గం కోర్డనేటర్ గిరాడ అప్పలస్వామి, సాలూరు నియోజకవర్గం కో–ఆర్డినేటర్ గేదల బుషివర్ధన్, గజపతినగరం సమన్వయకర్త మర్రాపు సురేష్, రాజాం నియోజకవర్గం సమన్వయకర్త ఎన్ని రాజు, చీపురుపల్లి సమన్వయకర్త విశనిగిరి శ్రీనివాస్, బొబ్బిలి మండల అధ్యక్షులు సంచాన గంగాధర్, విజయనగరం జిల్లా కార్యనిర్వహణ కార్యదర్శులు మోతి దాసు, అల్లు రమేష్, మామిడి దుర్గాప్రసాద్, పార్వతీపురం ఐటీ కో–ఆర్డినేటర్ పైల సత్యన్నారాయణ, పోతల శివశంకర్, పళ్లెం రాజ, గణేష్, సీనియర్ నాయకులు లంకా రమేష్, అడబాలు నాగు, పొట్నూరు జనార్దన్, తెర్లాం మండల సీనియర్ నాయకులు చందాక ఉమా మహేష్, ఆర్.కె నాయుడు, ఎందువ సత్యన్నారాయణ, ఆర్పి రాజు, అబోతుల రాజు, శ్రీనివాస్, కొరగంజి సాయి, సింబు, నవీన్, అక్కివారపు ప్రసాద్, శ్రీను, రాము, గేద్ద రమేష్, రఘు, మండల కమిటీ సభ్యులు, వివిధ మండల అధ్యక్షులు, వీర మహిళలు జనసైనికులు పాల్గొన్నారు.

## ఆంధ్రజ్యోతి పత్రికా విలేఖరిపై దాడిని ఖండించిన కుంటిమద్ది జయరాం రెడ్డి



శతఘ్ని న్యూస్: అనంతపురం, వైయస్ జగన్మోహన్ రెడ్డి దేనికి సిద్ధం మీరు? విలేకరుల పైన దాడులు చేయించడానికి సిద్ధమా? నీ రాజకీయ బహిరంగ సభలలో ప్రతిపక్ష నాయకుల ఫోటోలు పెట్టి నీవు పైశాచిక ఆనందం పొందడానికి ఆ ఫోటోలు పైన అభం శుభం తెలియని వైసీపీ కార్యకర్తలను రెచ్చగొట్టి, నీ స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం వైసిపి కార్యకర్తలని ఉన్మాదులుగా తయారుచేసి వచ్చే ఎన్నికల్లో గెలవడానికి సిద్ధంగా ఉన్నానని చెప్పుకోవడానికి సిగ్గు అనిపించట్లేదా సైకో జగన్ రెడ్డిగారు? ఆంధ్రజ్యోతి పత్రికా విలేఖరి కృష్ణాపై వైసిపి గుండాల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం. పోలీసు ఉన్నతాధికారులు తక్షణమే అధికార మదమెక్కి దాడి చేసిన వైసిపి గుండాలను అదుపులోకి తీసుకొని తగిన చర్యలు తీసుకోవాలని జనసేన పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నామని అనంతపురం జిల్లా జనసేన ఉపాధ్యక్షులు లాయర్ కుంటిమద్ది జయరాం రెడ్డి అన్నారు.

## గాజు గ్లాస్ ను ఎక్కడ పెట్టాలో తుప్పు ఫ్యానును ఎక్కడ ఉంచాలో ప్రజలకు బాగా తెలుసు: పత్తి చంద్రశేఖర్



శతఘ్ని న్యూస్: అనంతపురం, గాజు గ్లాస్ ను ఎక్కడ పెట్టాలో తుప్పు పట్టిన ఫ్యాన్ ను ఎక్కడ ఉంచాలో రాష్ట్ర ప్రజలకు బాగా తెలుసని జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి, పుట్టపర్తి నియోజకవర్గం ఇన్చార్జ్ పత్తి చంద్రశేఖర్ అన్నారు. రాప్తాడు సిద్ధం సభ వేదికగా ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలకు పత్తి చంద్రశేఖర్ కౌంటర్ ఇచ్చారు. కేవలం జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్, తెలుగుదేశం అధ్యక్షులు చంద్రబాబు నాయుడుపై విమర్శలు చేసేందుకే సిద్ధం సభ నిర్వహించినట్టు ఉందన్నారు. 99 శాతం హామీలు అమలు చేశానని చెప్పుకుంటున్న ముఖ్యమంత్రి గుండెల మీద చెయ్యి వేసుకుని మద్యపానం నిషేధం చేసిన తర్వాతే ఓటు అడుగుతానని చెప్పిన విషయాన్ని ఎందుకు ఈ సభలో ప్రస్తావించలేదన్నారు. సిపిఎస్ రద్దుపై ఉద్యోగ ఉపాధ్యాయులకు సమాధానం ఎందుకు చెప్పలేదన్నారు. కేవలం తప్పుడు వ్యాఖ్యలు, అబద్ధపు మాటలకే సిద్ధం సభ పరిమితమైందని జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి, పుట్టపర్తి నియోజకవర్గం ఇంచార్జ్ పత్తి చంద్రశేఖర్ అన్నారు. పవన్ కళ్యాణ్ పై మరోసారి వ్యక్తిగత విమర్శలు చేస్తే జగన్మోహన్ రెడ్డి మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు.

## మారెళ్ళ గ్రామంలో పర్యటించిన జనసేన నాయకులు



శతఘ్ని న్యూస్: కనిగిరి నియోజకవర్గ, జనసేన పార్టీ పాయింట్ ఆఫ్ కాంటాక్ట్ వరికూటి నాగరాజు ఆదేశాల మేరకు పీసీపల్లి మండలంలోని మారెళ్ళ గ్రామాల్లో పర్యటించి జనసేన పార్టీ భవిష్యత్ కార్యాచరణ గురించి వివరిస్తున్న పార్టీ బలోపుతానికై జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర కమిటీ సభ్యులు మాదాసు రమేష్, పిసిపల్లి మండలం జనసేన పార్టీ అధ్యక్షులు బండారి రాజు, అవినాష్, ఐజాక్, రాహుల్ మరియు వెంగళరావు తగు చూచనలు చేయడం జరిగింది.


## 15 రోజుల్లో గడ్డర్లు తొలగించకపోతే దీక్ష చేస్తాం – పోలిరెడ్డి



శతఘ్ని న్యూస్: నిడదవోలు నియోజకవర్గం, నిడదవోలు మండలం తాళ్లపాలెం గ్రామంలో ఉమ్మడి జనసేన తెలుగుదేశం పార్టీల ఆధ్వర్యంలో ఇంటింటికి మేనిఫెస్టో కార్యక్రమం నిర్వహించారు. అనంతరం తాళ్లపాలెం గ్రామంలో ప్రజలు, రైతులు ముఖ్యంగా గత కొన్ని నెలల నుండి ఎదుర్కొంటున్న రైల్వే అండర్ పాస్ వంతెన సమస్య మీద నిడదవోలు జనసేన పార్టీ, తెలుగుదేశం ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో నిడదవోలు మండలం జనసేన అధ్యక్షులు పోలిరెడ్డి వెంకటరత్నం మాట్లాడుతూ చాలా నెలల నుండి రైల్వే పనులు పూర్తి అయినా కానీ రాకపోకలు సాగించడానికి వీలులేకుండా గడ్డర్లు బిగించారు అని చాలా సార్లు ఎమ్మెల్యే గారికి విన్నమించిన పట్టించుకోవట్లేదని తెలిపారు.ఈ గడ్డర్లను 15 రోజుల్లో గడ్డర్లు తొలగించకపోతే నిరాహార దీక్ష చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలిరెడ్డి వెంకటరత్నం (పీవీఆర్),ఉమ్మడి జనసేన తెలుగుదేశం సమన్వయ కమిటీ సభ్యులు పాలా వీరాస్వామి, పట్టణ అధ్యక్షులు రంగా రమేష్, గ్రామ సర్పంచ్ యర్రా రామకృష్ణ, గంధం సీతయ్య నాయుడు, జగత ఏడుకొండలు,గ్రామ అధ్యక్షులు సింగులూరి సతీష్, పాలకోడేటి గోపినాథ్,మరియు గ్రామ తెలుగుదేశం, జనసేన నాయకులు, జనసైనికులు, వివిధ గ్రామాల అధ్యక్షులు, జనసేన తెలుగుదేశం పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

సోమవారం, 19 ఫిబ్రవరి 2024




## అంబేద్కర్ పేరు తీసి జగన్ పేరు పెడదామనడం అవమానించడమే



**రాజ్యాంగ సృష్టికర్తను గౌరవించక పోయినా సరే అవమానించకండి**
**ఎన్నికల ముందు దళితులను ముద్దులు పెట్టుకుని ఇప్పుడిలా మాట్లాడడం బాధాకరం**
**జూపూడి ప్రభాకర్ మాటలను జగన్, వైసీపీలోని నేతలు ఎందుకు ఖండించరు**
**విదేశీ విద్యా దీవెన కు జగన్ పేరు, రాజశేఖర్ రెడ్డి పేరు పెడితే బాగుండు మాకు డబ్బులే ముఖ్యం అన్న జూపూడి ప్రభాకర్ మాటలను తీవ్రంగా ఖండించిన జనసేన తిరుపతి ఇంచార్జ్ కిరణ్ రాయల్**

శతఘ్ని న్యూస్: తిరుపతి, వైసీపీలోని నేతలు దళితులపై కపట ప్రేమను చూపిస్తున్నారని, అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వల్లనే రాజశేఖర్ రెడ్డి, జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రులు అయ్యారని, జూపూడి ప్రభాకర్ చేసిన వ్యాఖ్యలు చాలా బాధాకరమని, ఎవరైనా ఇలాంటి మాటలు మాట్లాడితే జనసేన పార్టీ తరపున తీవ్రంగా ఖండిస్తామని, ఆయన మాటలను వెంటనే వెనక్కి తీసుకోవాలని, రాజ్యాంగ సృష్టికర్త డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కు, దళితులకు తక్షణమే క్షమాపణ చెప్పాలని కిరణ్ రాయల్ ఆదివారం మీడియా ముఖంగా డిమాండ్ చేశారు. లేని పక్షాన రాష్ట్రవ్యాప్తంగా అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి, పెద్ద ఎత్తున జనసేన నిరసన చేపడుతామన్నారు. అదేవిధంగా కారుమూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్రంలో రైతులు జగన్ ను పూజిస్తున్నారన్న మాటలను ఖండిస్తూ ఏ విధంగా రైతులు జగన్మోహన్ రెడ్డిని పూజించారో చెప్పాలన్నారు. మీకు మీరే భజన చేసుకుంటూ రాష్ట్రంలో దళితులు, రైతులు మిమ్మల్ని నెత్తిమీద పెట్టుకుంటున్నారని, వైసీపీ నేతలు అనుకోవడం హాస్యాస్పదమన్నారు. వైసీపీలోని దళిత నేతలు జూపూడి ప్రభాకర్ మాటలను ఖండించాలని, లేని పక్షాన రేపు వారు దేనికైనా సిద్ధమవుతారన్నారు. జనసేన దళిత నాయకుడు, పార్దు మాట్లాడుతూ వైసీపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి దళితులపై జరుగుతున్న దాడులను, దళితులకు ఇస్తున్న పథకాలను ఆపేసారని, దళితులకు పెద్దపీట వేస్తున్నామని చెప్పడమే తప్పు, ఏ ఒక్క దళిత నాయకుడికి ఆ పార్టీలో గుర్తింపు లేదని, జూపూడి ప్రభాకర్ మాటలు దళితులను బాధపెట్టే విధంగా ఉన్నాయని, అంబేద్కర్ ఒక కులానికి సంబంధించిన వ్యక్తి కాదని, తక్షణమే ప్రభాకర్ క్షమాపణ చెప్పాలని, దీనిపై దళితులందరూ నోరు విప్పాలని పిలుపునిచ్చారు. ఈ మీడియా సమావేశంలో పట్టణ అధ్యక్షుడు రాజారెడ్డి, వంశీ, నవీన్, కిషోర్ హిమవంత్ తదితరులు పాల్గొన్నారు.

## యల్లటూరు శ్రీనివాస రాజుని కలిసిన జనసేన పార్టీ ఐటీ కో-ఆర్డినేటర్స్




శతఘ్ని న్యూస్: ఉమ్మడి కడప జిల్లా, రాజంపేట పట్టణం, జనసేన పార్టీ కార్యాలయం (యల్లటూరు భవన్) నందు ఆదివారం జనసేన పార్టీ నేత యల్లటూరు శ్రీనివాస రాజుని జనసేన పార్టీ ఉమ్మడి కడప జిల్లా ఐటీ కో-ఆర్డినేటర్లు కలవడం జరిగింది. రాజంపేట జనసేన పార్టీకి టెక్నికల్ గా తమ పూర్తి మద్దతు ఉంటుందని, ప్రతి మండల కేంద్రంలో ఉన్న ఐటీ కోఆ-ర్డినేటర్లని కలుపుకుని పార్టీకి ఎలక్షనీరింగ్ ప్రాసెస్ లో పూర్తిగా సహకరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి కడప జిల్లా ఐటి కో-ఆర్డినేటర్ యాపరాల వెంకటేష్, మైదుకూరు కో-ఆర్డినేటర్ భూమిరెడ్డి సిద్దాంత్, రాయచోటి కోఆర్డినేటర్ నీలకంఠం సుధీర్, జమ్మలమడుగు కో-ఆర్డినేటర్ దిలీప్ రాజ, మాజీ జెడ్పిటీసీ యల్లటూరు శివరామరాజు, రాజంపేట ఐటీ సభ్యులు ప్రశాంత్ భారతాల, రాజంపేట నాయకులు కోలాటం హరికృష్ణ, ముత్యాల చలపతి పాల్గొన్నారు.

## శ్రీశ్రీశ్రీ భోగాంజనేయ స్వామి బ్రహోత్సవాలలో పాల్గొన్న యల్లటూరు శ్రీనివాస రాజు

శతఘ్ని న్యూస్: ఉమ్మడి కడప జిల్లా, రాజంపేట నియోజకవర్గం, నందలూరు మండలం నూకినేనిపల్లె గ్రామ పంచాయతీ కుంపిణీపురం గ్రామంలో వెలసిన శ్రీశ్రీశ్రీ భోగాంజనేయ స్వామి బ్రహోత్సవాలలో భాగంగా రథోత్సవం సందర్భంగా గ్రామ ప్రజలు మరియు జనసైనికుల ఆహ్వానం మేరకు రాజంపేట జనసేన నేత యల్లటూరు శ్రీనివాస రాజు ముఖ్య అతిధిగా పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసారు. మంగళవాయిద్యాలు, పూలతో బాణాసంచా కాల్చుతూ ఘనస్వాగతం పలికి శాలువాతో సన్మానించిన గ్రామప్రజలు, జనసైనికులు. ఈ కార్యక్రమంలో కుంపిణీపురంకు చెందిన నందు, వెంకటసంబావు, ప్రసాద్ రాయల్, శివ, దినేష్, హరి మరియు మాజీ జెడ్పీటీసి యల్లటూరు శివరామరాజు, మాజీ సర్పంచ్ సమ్మెట శివప్రసాద్, ఆకుల చలపతి, గురివిగారి వాసు, భారతాల ప్రశాంత్, తిప్పాయపల్లె ప్రశాంత్, పత్తి నారాయణ, నారదాసు రామచంద్ర, మహేష్, కార్తిక్, బాషా, సినీల్ గౌడ్, వినయ్, హర్షవర్ధన్, రాహుల్, హరి, నాని, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



## పలు కుటుంబాలను పరామర్శించిన బత్తుల

శతఘ్ని న్యూస్: రాజానగరం నియోజకవర్గం, రాజానగరం మండలం, కొండగుంటూరు గ్రామంలో కీ.శే.పేమ్మానబోయిన విజ్ఞేశ్వరుడు గారు ఇటీవల స్వర్గస్తులయ్యారు అనే విషయం స్థానిక జనసేన శ్రేణుల ద్వారా తెలుసుకుని వారి కుటుంబ సభ్యులను రాజానగరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ బత్తుల బలరామకృష్ణ పరామర్శించడం జరిగింది.

రాజానగరం నియోజకవర్గం, రాజానగరం మండలం, కొండగుంటూరు గ్రామంలో కీ.శే.పొడుగు వాసు ఇటీవల స్వర్గస్తులయ్యారు అనే విషయం స్థానిక జనసేన శ్రేణుల ద్వారా తెలుసుకుని వారి కుటుంబ సభ్యులను రాజానగరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ బత్తుల బలరామకృష్ణ పరామర్శించడం జరిగింది.

రాజానగరం నియోజకవర్గం, రాజానగరం మండలం, కొండగుంటూరు గ్రామంలో కీ.శే.వీర గనికి ఇటీవల స్వర్గస్తులయ్యారు అనే విషయం స్థానిక జనసేన శ్రేణుల ద్వారా తెలుసుకుని వారి కుటుంబ సభ్యులను రాజానగరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ బత్తుల బలరామకృష్ణ పరామర్శించడం జరిగింది.

రాజానగరం నియోజకవర్గం, రాజానగరం మండలం, కొండగుంటూరు గ్రామంలో కీ.శే.అనేం శ్రీనివాస్ ఇటీవల స్వర్గస్తులయ్యారు అనే విషయం స్థానిక జనసేన శ్రేణుల ద్వారా తెలుసుకుని వారి కుటుంబ సభ్యులను రాజానగరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ బత్తుల బలరామకృష్ణ పరామర్శించడం జరిగింది.

రాజానగరం నియోజకవర్గం, రాజానగరం మండలం, కొండగుంటూరు గ్రామంలో కీ.శే. పేమ్మానబోయిన ఏసీయ్య స్వర్గస్తులయ్యారు అనే విషయం స్థానిక జనసేన శ్రేణుల ద్వారా తెలుసుకుని హుటాహుటిన వారి ఇంటికి చేరుకుని వారి పార్థివదేహానికి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను రాజానగరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ బత్తుల బలరామకృష్ణ పరామర్శించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ సీనియర్ నాయకులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, జనసేన పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.







SRI TV
# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

సోమవారం, 19 ఫిబ్రవరి 2024




## గంగారపు రామదాస్ చౌదరి సమక్షంలో జనసేనలో చేరికలు



శతఘ్ని న్యూస్: మదనపల్లి నియోజకవర్గం, కమ్మవీధి జనసేన పార్టీ కార్యాలయంలో గంగారపు రామదాస్ చౌదరి ఆధ్వర్యంలో యువ నాయకులు షేక్ ఫాజీల్ మరియు ఆయన మిత్రుడు షారుఖ్ అధ్యక్షతన 50 మంది యువత జనసేన పార్టీలో చేరడం జరిగింది. ఈ సందర్భంగా రామదాస్ చౌదరి మాట్లాడుతూ జనసేన-టీడీపీ ఉమ్మడి కార్యాచరణకు ఆకర్షతులై హిందూ ముస్లిం యువత పార్టీలో చేరడం చాలా సంతోషదాయకం అని వచ్చే ఎన్నికల్లో కచ్చితంగా జనసేన-టీడీపీ ఉమ్మడి అభ్యర్థి విజయానికి కృషి చేస్తామని పార్టీలో చేరిన వారి అందరికీ కృతజ్ఞతలు తెలియచేసారు. త్వరలో అభ్యర్థి ఖరారు అయిన తరువాత పూర్తిస్థాయిలో రామదాస్ అధ్వర్యంలో ఉమ్మడి అభ్యర్థి కోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తామని యువకులు తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ సెక్రటరీ లు సనా ఉల్లా, గజ్జల రెడ్డెప్ప, రూరల్ మండలం అధ్యక్షులు గ్రానైట్ బాబు,రూరల్ ప్రధాన కార్యదర్శి పవన్ శంకర, విజయ్ కుమార్, గంగులప్ప, మజ్జ్యాల నవీన్ రాయల్, నారాయణ స్వామి, నరేష్, యాసిన్, ప్రవీణ్, మహేష్, హరీష్, సికందర్, రెడ్డి, సిద్దిక్, ఆఫ్రోజ్, తౌసిఫ్ మరియు వారి మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

## రాయలసీమ ప్రజలే మీ ప్రభుత్వాన్ని గద్దె దించడానికి సిద్ధంగా ఉన్నారు



శతఘ్ని న్యూస్: ధర్మవరం, జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన రెడ్డి తన స్వగృహంలో ప్రెస్ మీట్ నిర్వహించారు. మీడియా ముఖ్యంగా మాట్లాడుతూ రాప్తాడులో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నిర్వహించిన సిద్ధం సభలో పవన్ కళ్యాణ్ గురించి చంద్రబాబు నాయుడు గురించి ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నాడని రాయలసీమ కరువు పేరు చెప్పి రాయలసీమ ప్రజలను వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఇంకెన్నిసార్లు మోసం చేస్తాడంటూ వాళ్లు నీ మోసాలన్నీ గ్రహించారని రాయలసీమ ప్రజలే మీ ప్రభుత్వాన్ని గద్దె దించుతారని రాయలసీమ యువత కోసం ఏం చేశావని సిద్ధం బహిరంగ సభ నిర్వహించావని యువత కోసం ఎన్ని ఫ్యాక్టరీలు తీసుకొచ్చి ఎంతమందికి ఉద్యోగాలు కల్పించావొ నువ్వు శ్వేతపత్రం విడుదల చేయాలని, అలాగే 57 నెలలలో నువ్వు సాధించిన అభివృద్ధి భూకబ్జాలు, రౌడీయిజం, గూండాయిజం, ఇసుక దందాలు మాత్రమేనని రాయలసీమ రైతులను నట్టేట ముంచాడని రాయలసీమ మహిళలను మోసం చేశావని, రాయలసీమ ప్రజలే మీ ప్రభుత్వాన్ని గద్దె దించడానికి సిద్ధంగా ఉన్నారనీ పేరుకు మాత్రం కులానికి ఓ కార్పొరేషన్లు పెట్టావు ఆ కార్పొరేషన్ ద్వారా ప్రజలకు చేసింది శూన్యం మీ నాయకులకు, కార్యకర్తలకు మాత్రం ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తూ ప్రోటోకాల్ కల్పించారని అలాగే ఈ సిద్ధం సభలో జగనన్న మందు, జగనన్న బిర్యాని, జగనన్న వెయ్యి రూపాయలు మాత్రమే కనిపిస్తున్నాయని పేర్కొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికులతో టీ విత్ డాక్టర్ బాబు



శతఘ్ని న్యూస్: రాజోలు, జనసేన పార్టీ రాజోలు నియోజకవర్గ పారిశుద్ధ్య కార్మికులతో రాజోలు నియోజకవర్గ జనసేన నాయకులు డాక్టర్ రమేష్ బాబు కలసి వారు పడుతున్న ఇబ్బందులను, సమస్యలను తెలుసుకున్నారు. గాజు గ్లాస్ తో టీ అందరికి ఇచ్చి వారితో పాటు సుదీర్ఘంగా మాట్లాడి వారి ప్రధాన సమస్యలు అయిన

* పంచాయతీలకు సంబంధం లేకుండా పారిశుద్ధ కార్మికులకు సమాన వేతనం ఇవ్వాలి
* టిఏ/డిఏ లు కూడా సమానంగా ఇవ్వాలి
* పిపిఈ పర్సనల్ ప్రొటక్షన్ ఎక్విప్మెంట్ కల్పించాలి.
* ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా సౌకర్యాలను కల్పించాలి
* కార్మికుల ఉద్యోగులను పర్మినెంట్ చేయాలి
* నెల నెలా జీతాలను సమయానికి ఇవ్వాలి మొదలయిన సమస్యలను అడిగి తెలుసుకుని జనసేన పార్టీ అధ్యక్షులు దృష్టికి తీసుకివెళ్లి, రాబోయే జనసేన-టిడిపి ఉమ్మడి ప్రభుత్వంలో వారి యొక్క సమస్యలు పరిష్కరిస్తామని డాక్టర్ రమేష్ బాబు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ రాష్ట్ర వికాస విభాగ సెక్రటరీ పొన్నాల ప్రభ, సఖినేటిపల్లి మండల అధ్యక్షులు గుబ్బల ఫణి కుమార్, అంతర్వేది దేవస్థానం ఎంపిటిసి బైరా నాగరాజు, అంతర్వేదిక ఎంపీటీసీ చొప్పల బాబురావు, కేశవదాసు పాలెం ఎంపీటీసీ ఉండపల్లి అంజి, జనసేన నాయకులు అల్లూరి రంగరాజు, రావూరి నాగు, కొనతం నరసింహారావు, మల్కిపురం మండల ప్రధాన కార్యదర్శి నల్లి పవన్ ప్రసాద్, సఖినేటిపల్లి మండల కార్యదర్శి బొమ్మిడి ఏడుకొండలు, బుద్ధి గ్రామ శాఖ అధ్యక్షులు కొల్లు వెంకటరాజు, జనసేన నాయకులు పోతు కృష్ణ, టిడిపి గ్రామ శాఖ అధ్యక్షులు మండపాటి వెంకటేశ్వర్లు, టీడీపీ నాయకులు భాస్కర్ల సత్తిబాబు, గుండుబోగుల సాయి, మారేళ్ల నాని, సందాని, కట్టా రమేష్, కట్టా వరప్రసాద్ తదితరులు పాల్గొనడం జరిగింది.



## డయేరియా మృతులు ప్రభుత్వ హత్యలే

శతఘ్ని న్యూస్: గుంటూరు, నగరంలో కలుషిత నీరు తాగి డయేరియా బారినపడి మరణించిన నలుగురువి ప్రభుత్వ హత్యలే అని నగర జనసేన పార్టీ అధ్యక్షుడు నేరేళ్ళ సురేష్ అన్నారు. ఆదివారం డయేరియాతో మరణించిన గాజుల సూర్యనారాయణ మృతదేహాన్ని ఆయన సందర్శించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నేరేళ్ళ సురేష్ మాట్లాడుతూ నగరంలో డ్రైనేజీ వ్యవస్థ సరిగ్గా లేదని తాగునీరు కలుషితమవుతుందని ఎంతగా మొత్తుకుంటున్నా పాలకుల్లో కానీ అధికారుల్లో కానీ ఏమాత్రం చలనం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలకు గుక్కెడు రక్షిత మంచినీరు దుస్థితిలో నగరపాలక సంస్థ పనితీరు ఉండటం సిగ్గుపడాల్సిన విషయమన్నారు. క్షేత్రస్థాయిలో పరిస్థితులు ఆందోళన కరంగా ఉన్నాయన్నారు. డయేరియా ఆనవాళ్లు ఎక్కడా లేవంటూ కమీషనర్ , మేయర్ వ్యాఖ్యానించటం బాధ్యతారాహిత్యం అంటూ నేరేళ్ళ సురేష్ మండిపడ్డారు. జిల్లా అధికార ప్రతినిధి ఆళ్ళ హరి మాట్లాడుతూ పదేళ్లు శాసనసభ్యుడిగా అధికారం ఇస్తే ముస్తఫా తన అసమర్థతతో నియోజకవర్గాన్ని అట్టడుగుస్థాయికి తీసుకెళ్లాడని ధ్వజమెత్తారు. ఎమ్మెల్యేనైన తన మాట వినడం లేదంటూ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ ముస్తఫా డ్రామాలు మొదలుపెట్టాడని మండిపడ్డారు. కమల్ హాసన్ నటనలు ఆపి ఇప్పుడైనా ప్రజలకి సేవాలందించాలని ముస్తఫాకి హితవు పలికారు. డయేరియాతో మృతిచెందిన కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని ఆళ్ళ హరి కోరారు. డివిజన్ అధ్యక్షుడు గాజుల రమేష్, రెల్లి యువనేత సోమి ఉదయ్ కుమార్, బందెల నవీన్, పులిగడ్డ నాగేశ్వరరావు, కలగంటి త్రిపుర, ఆకుల ప్రసాద్, నందూరి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## గంగానమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవంలో పాల్గొన్న ఆమంచి స్వాములు

శతఘ్ని న్యూస్: గుంటూరు జిల్లా, వేమూరు నియోజకవర్గం, కుచ్చెళ్లపల్లి గ్రామంలో, ఆదివారం, గంగానమ్మ తల్లి సింహ వాహన, బలిపీఠ, శిఖర ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమంలో జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఆమంచి స్వాములు ముఖ్యఅతిథిగా పాల్గొనడంజరిగింది.



SRI TV

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

సోమవారం, 19 ఫిబ్రవరి 2024







## మార్పు కోసం గ్లాసు గుర్తుకి ఓటు వేయండి

శతఘ్ని న్యూస్: శ్రీకాళహస్తి, 61 వ రోజు శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ఇంటింటికీ ప్రచారంలో భాగంగా ఆదివారం శ్రీకాళహస్తి పట్టణం, బహదూర్ పేట (కుమ్మర వీధి, కుందేటి వారి వీధి)లో నాయకులు నక్కా ప్రసాద్ ఆధ్వర్యంలో ఇంటింటికీ ప్రచార కార్యక్రమం నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జి శ్రీమతి వినుత కోటా నిర్వహించడం జరిగింది. పెద్ద ఎత్తున వినుతకి జనసైనికులు పూల వర్షంతో స్వాగతం పలికారు. పట్టణంలో ప్రచారం నిర్వహించి రాష్ట్రానికి పవన్ కళ్యాణ్ నాయకత్వం అవశ్యకతను వివరించడం జరిగింది. రాష్ట్ర ప్రజల కోసం పోరాడుతున్న జనసేన పార్టీని, పవన్ కళ్యాణ్ ని ఆదరించాలని, నియోజకవర్గంలో శ్రీమతి వినుత కోటాని ఆశీర్వదించి, గాజు గ్లాసు గుర్తుకి ఓటు వెయ్యాలని ప్రజలను కోరడం జరిగింది. మార్పు కోసం జనసేన పార్టీకి ఒక్క అవకాశం ఇవ్వాలని కోరడం జరిగింది. స్ట్రీట్ లైట్లు, డ్రైనేజ్ కాలువల సమస్య, చదువుకున్న యువతకి ఉద్యోగాలు లేక ఇబ్బందులు పడుతున్నారని సమస్యలు తెలిపారు. ప్రభుత్వం వచ్చిన వెంటనే సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ ఇంఛార్జి తోట గణేష్, నాయకులు నక్కా ప్రసాద్, రఫీ, అఖిల్ సాయి, ఉపాధ్యక్షులు రవి కుమార్ రెడ్డి, జ్యోతి రామ్, ప్రధాన కార్యదర్శి పేట చిరంజీవి, ఐటీ కోఆర్డినేటర్ కావలి శివకుమార్ , కవిత, లక్ష్మి, గాయత్రి, రాజ్య లక్ష్మి, పుష్ప, శారద ,దుర్గ, పేట చంద్ర శేఖర్, రాజేష్, సురేష్, హేమంత్, ఉదయ్, చిన్న మునయ్య, వంశీ, నితీష్, జనసైనికులు దినేష్ తదితరులు పాల్గొన్నారు.

## అసత్య ప్రచారాలపై డిఎస్పికి ఫిర్యాదు చేసిన అళహరి సుధాకర్



శతఘ్ని న్యూస్: కావలి, కరపత్రాలు ముద్రించి నాపై అసత్య, ఋజువులేని ప్రచారాలు చేస్తున్నారని కింద పేరుకూడా పెట్టికోలేని దమ్ములేని వాళ్ళు నా పరువు ప్రతిష్టలకు భంగం కలిగే విధంగా చేస్తూ. వాట్సప్ గ్రూపులలో మార్ఫింగ్ చేసి సుకుమార్ రెడ్డి మీటింగ్ లో నేను ఉన్నట్లు ఫోటోలు పెట్టిన వారిని అరెస్టు చేసి ఖటినచర్యలు తీసుకోవాలని. నా జీవితములో ఒక్కసారి కూడా సుకుమార్ రెడ్డితో మాట్లాడింది కానీ, కలిసింది కానీ లేదు. అలాంటిది ఏకంగా వారి మీటింగ్ లో నేను ఉన్నట్లు మార్ఫింగ్ ఫోటోలు పెట్టారని నిన్న కావలి డిఎస్పికి గారిని కలిసి ఇలాంటి వారిపై ఖటిన చర్యలు తీసుకోవాలని కంప్లైంట్ ఇచ్చిన అళహరి సుధాకర్ జనసేన ఇంఛార్జి కావలి నియోజకవర్. వెంటనే డిఎస్పికి పట్టణ సి.ఐ పిలిచి డీటెయిల్స్ ఇచ్చి వెంటనే చర్యలు తీసుకోవలసిందిగా ఆదేశించారు. అదే విధంగా సుధాకర్ ను నెల్లూరు లో సైబర్ క్రైమ్ బ్రాంచ్ లో కూడా ఫిర్యాదు చేసి, స్పందనలో ఎస్పికి కూడా రిపోర్ట్ చెయ్యలని కోరారు. పార్టీ ఆఫీస్ ఘనంగా ఓపెన్ చేస్తుంటే ఓర్వలేక లేనిపోని ఆరోపణలు చేస్తున్నారు అని, నా సొంత డబ్బుతో ప్రతీ కార్యక్రమము చేస్తున్నాను అని ఎవడబ్బ సొమ్ము నాకు ఇవ్వలేదు అని ఎవరెవరినో అడుక్కొని కార్యక్రమాలు చెయ్యటం లేదు అని నా సొంత డబ్బుతో నా స్థలము అమ్మి పార్టీ కోసం ఖర్చు పెడతున్నా అని. ఎవడికైనా దమ్ము ఉంటే అసత్య ప్రచారాలు చేసే వాడు నిరూపించాలని, నేను పుట్టింది కావలిలో, పెరిగింది రైల్వే బిట్రగుంటలో అని, కేవలం పార్టీలో హుందాతనంగా ఉండాలన్న ఒక్క తలంపుతో కామ్ గా ఉంటున్నానే తప్ప నేను బిట్రగుంటలో, తిప్పలో చూడని రౌడీయిజాలు కాదు. ఇక ఎవ్వరినీ వదిలిపెట్టే ప్రసక్తే లేదని అళహరి సుధాకర్ అన్నారు.

## అనంతపురం జిల్లాలో అభద్రతాభావంతో సీఎం జగన్ ప్రసంగం



శతఘ్ని న్యూస్: అనంతపురం జిల్లాలో సభ పెట్టి అసలు ఈ ఐదు సంవత్సరములలో అనంతపురం జిల్లాకు నేనేం చేశాను అనేది చెప్పలేకపోయారు. అనంతపురం జిల్లాలోని రైతులకు గాని దళితులకు కానీ మౌలిక వసతులు కల్పనకు కానీ జిల్లా అభివృద్ధికి నేనిది చేశాను అని చెప్పలేక పోయారు. రాయలసీమలో వెనుకబడిన ప్రాంతమైనటువంటి అనంతపురంకు నేను ఈ విధంగా సహాయపడ్డాను అని చెప్పలేకపోయారు. జిల్లా కేంద్రంలో కనీసం సరైన రహదారులు లేవు, సంక్షేమ పథకాలను కనిపెట్టిన వ్యక్తిగా నేను సిఎం కాక ముందు సంక్షేమ పథకాలే లేవు అనేవిధంగా ఊహించుకుంటూ ఉన్నారు. తన పార్టీ కార్యకర్తలు తన వైపు లేరనే అనుమానం కలిగింది ఎందుకంటే పదేపదే నేనొక్కన్నే నాకెవరూ లేరు మీరే నాకు అంటూ అబద్ధపు మాటలను పలికి వారిని ఏ మార్చాలని అనుకున్నట్టు ఉన్నారు ఆంధ్ర రాష్ట్ర ప్రజలే కాదు మీ కార్యకర్తలకు కూడా తెలుసు మీకు తోడుగా ఇసుక మాఫియా చేసిన నాయకులు ఉన్నారని. లిక్కర్ మాఫియా చేసిన నాయకులు ఉన్నారని. ఆంధ్ర రాష్ట్ర యువతను గంజాయి వైపు మళ్ళించే నాయకులు ఉన్నారని. స్కూళ్లకు పార్టీ రంగులు వేసి వందల కోట్లు దోచుకున్న వారు ఉన్నారని. బియ్యం బస్తాలకు బ్యాగులు ఇస్తానని వందల కోట్లు దోచుకున్న వారు. ఉన్నారని మట్టి మాఫియా దోచుకున్న నాయకులు ఉన్నారని. సిమెంటు కంపెనీలు ఉన్నాయని వీటితోపాటు ప్రజల సొమ్మును అప్పనంగా తీసుకొని మీకు వ్యక్తిగతంగా మేలు చేసే కొన్ని కంపెనీలు ఉన్నాయని ఎదుటివారి మీడియాను విమర్శించే మీరు మీకంటూ సొంత పాంప్లెట్ మీడియా ఒకటుందని. దాదాపు 1000 మందిని సోషల్ మీడియా కేవలం ఫేక్ న్యూస్ పంపించడానికి పేటీఎం బ్యాచ్ ఉందని. వారికంత ప్రజల సొమ్మును అప్పనంగా ధారబోస్తున్నారని మీరు చేసే ప్రతి ఒక్క కార్యక్రమం ప్రజల గమనిస్తున్నారు. పేదవారెవరు పెత్తందారులు ఎవరనేది ప్రజలకు బాగా తెలుసు మీరు బట్టన్ ఎక్కడ నొక్కుతున్నారు ప్రజల బట్టన్ లు ఎక్కడ ఊడుతున్నాయి అన్ని గమనిస్తున్నారు. ఎందుకంటే ఐదు సంవత్సరములు అధికారంలో ఉన్నప్పుడు నాయకులకు అంతా దోచిపెట్టి దాచుకోమని చెప్పి మన రాష్ట్రంలోని వ్యవస్థలన్నిటిని ఏ విధంగా నాశనం చేశారు అంతా గమనిస్తున్నారు. ఇప్పుడు ఎన్నికల సమీపిస్తున్నాయి కాబట్టి కార్యకర్తలు మీరే కష్టపడండి అధికారం వస్తే నేను దోచుకొని తింటాను అనేటువంటి కల్లబొల్లి మాటలు చెప్పి ప్రతిపక్షాలను విమర్శిస్తూ తెలుగుదేశం పార్టీను జనసేన పార్టీ ను అసలు పవన్ కళ్యాణ్ గారి పేరు చెప్పడానికే భయపడుతున్నారు ఎందుకో ఆ పేరు ఉచ్చరించిన వెంటనే అక్కడున్న యువకులంతా ఉత్సాహంతో కేరింతలు కొడతారని భయమా లేక అతను సాధారణ కానిస్టేబుల్ కొడుకు నేను లక్షల కోట్ల అధిపతిని అనేటువంటి అహంకార భావమా అది అతని విజ్ఞతకే వదిలేద్దాం. అనంతపురం జిల్లాకి గాలిలో వచ్చి నాలుగు గాలి మాటలు చెప్పినంత మాత్రాన ప్రజలు మీ కార్యకర్తలు అవివేకులు కారు ఆలోచనాపరులు. గ్లాసు సింక్ లో ఉన్న సైకిల్ బయట ఉన్నా మరీ మరీ వాడుతారు కానీ ఫ్యాన్ రివర్స్ లో తిరిగితే బయట పెట్టరు ముక్కలు చేసి గుజిడీలో పడేస్తారు. గుర్తుపెట్టుకోండి మన రాష్ట్ర భవిష్యత్తును తిరోగమనం లోకి పంపిన మీ పార్టీకి వచ్చే ఎన్నికల్లో తిలోదకాలు ఇవ్వటానికి ప్రజలంతా సిద్ధంగా ఉన్నారని అనంతపురం జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి చొప్పా చంద్రశేఖర్ ఎద్దేవా చేసారు.

## వైసిపి పాలనలో రాష్ట్ర ప్రజల కష్టాలు వర్ణనాతీతం: కోన తాతారావు

శతఘ్ని న్యూస్: గాజువాక, జనం వద్దకు జనసేన అనే నినాదంతో ప్రజా సమస్యలు తెలుసుకోవటానికి 87వ వార్డు వడ్లపుడి, కణితి ఆర్ హెచ్ కాలనీలు, దిబ్బపాలెం, అప్పికొండ, సిద్దార్థనగర్, తిరుమల తిరుపతి నగర్ జనసేన పిఏసి సభ్యులు, గాజువాక ఇంచార్జి కోన తాతారావు 87వ వార్డు అధ్యక్షులు సిరిసిల్లి కనకరాజు సారధ్యంలో పాదయాత్ర చేపట్టారు. యువతకు ఉపాధిలేక ప్రతి ఇంటిలోనూ ఒక్కరు పక్క రాష్ట్రాలకు వలస వెళ్ళటం, ఎక్కడ చూసినా అద్వానమైన రోడ్లుతో ప్రజలు సమమతం అవుతున్నారని, అడ్డు అదుపులేకుండ నిత్యావసరాల ధరలు పెరుగుదల, కొనుగోలు శక్తి లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటూరని పాదయాత్రలో నేరుగా కనిపించాయి తాతారావు అన్నారు. విశాఖ ఉక్కు నిర్వాసితులకు అన్ని విధాలుగా న్యాయం చేస్తామని, ఉపాధి కల్పించి అందరి కుటుంబాలను ఆదుకూంటాం అని తెలిపారు. వైసిపి ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేని కారణంగా గుడ్ బై చెప్పాలనే ఆలోచనలో రాష్ట్ర ప్రజలు ఉన్నారని, జనసేన – టిడిపిల సారథ్యంలో ప్రభుత్వం రావాలనే ఆశతో ప్రజలు ఎదురు చూస్తున్న తరుణంలో త్వరలో వచ్చే ఎన్నికల్లో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ని ఆదరించి గాజు గ్లాస్ కు ఓటు వేయాలని ఇంటింటా ప్రజలను తాతారావు కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు గడసాల అప్పారావు, దల్లి గోవింద్ రెడ్డి, గొన్న రమాదేవి, చిన అప్పారావు, కాద శ్రీను, లంకల మురళి దేవి, రౌతు గోవిందరావు, జ్యోతి రెడ్డి, లంక లత, 87వ వార్డు జనరల్ సెక్రటరీ భాస్కర్ రాజు, ఉపాధ్యక్షులు కర్రి నర్సింగ రావు, కరణం వేణు గోపాల్, ఇందిర ప్రియదర్శిని, శ్రీనివాస్, సునీల్, జగదీష్, శ్రీధర్, స్వరాజ్, శేషు, నూకరాజు, అప్పారావు పాల్గొన్నారు.






# అధికారులు, కాంట్రాక్టర్లు, స్కూల్ యాజమాన్యాన్ని హెచ్చరించిన రెడ్డి అప్పల నాయుడు



శతఘ్ని న్యూస్: ఏలూరు, అధికారులను, కాంట్రాక్టర్లను, స్కూల్ యాజమాన్యాన్ని రెడ్డి అప్పల నాయుడు హెచ్చరించడం జరిగింది. జనసేన పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ రోజున రాష్ట్రవ్యాప్తంగా ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నాడు నేడు అనే కార్యక్రమం పెట్టి ఉద్దరిస్తున్నానని చెప్పి కొన్ని స్కూళ్ళను మాత్రమే పరిమితం చేశారు. ఆ స్కూల్లో కూడా ఏదైతే కాంట్రాక్టర్లకు ఇచ్చిన వర్క్స్ ఏమైతే ఉన్నాయో వారు చేయవలసిన పనులను విద్యార్థులతోనూ పిల్లలతోనూ పనిచేయిస్తున్నారు. ఏలూరు నియోజకవర్గంలో రామానగర్ కాలనీలో ఉన్నటువంటి హైస్కూల్లో పిల్లలతో సిమెంట్ బ్రిక్స్ మోయిస్తున్నటువంటి పరిస్థితి. అక్కడ ఉన్నటువంటి హెడ్మాస్టర్ కానీ ఉపాధ్యాయులు అందరూ కూడా కుమ్మక్కయి అక్కడ విద్యార్థులతో వెట్టి చాకిరీ చేయిస్తున్నారు. ఈరోజు న విద్యార్థులను తల్లిదండ్రులు చదువుకోవడానికి పంపిస్తే కాంట్రాక్టర్లకు కాంట్రాక్ట్ ఇచ్చి వారి చేత పనులు చేయించుకోవాల్సింది పోయి, విద్యార్థులతో ఆ సిమెంట్ బ్రిక్స్ మోయించడం ఏమిటని ప్రశ్నించారు. గత పది రోజులుగా ఈ పని చేయిస్తూనే ఉన్నారని మండిపడ్డారు. ఇది చాలా దుర్మార్గమైన పని. దీనిపైన విద్యాశాఖ అధికారులు తక్షణమే చర్య తీసుకోవాలని ఆ స్కూల్ యొక్క హెచ్.ఎం. గాని ఉపాధ్యాయులు గాని ఎవరైతే అక్కడ పిల్లలతో పని చేయిస్తున్నారో వారిపై తక్షణమే చర్య తీసుకోవాలని జనసేన పార్టీ నుంచి డిమాండ్ చేస్తున్నాం అని రెడ్డి అప్పలనాయుడు పేర్కొన్నారు. మీడియా సమావేశంలో నగర అధ్యక్షులు నగిరెడ్డి కాశీ నరేష్, ప్రధాన కార్యదర్శి సరిది రాజేష్, కార్యదర్శులు కందుకూరి ఈశ్వరరావు, ఎట్రించి ధర్మేంద్ర, అధికార ప్రతినిధి అల్లు చరణ్, మీడియా ఇంచార్జ్ జనసేన రవి, కోశాధికారి పైడి లక్ష్మణరావు,నాయకులు నూకల సాయి ప్రసాద్, రెడ్డి గౌరీ శంకర్, వీరంకి పండు తదితరులు పాల్గొన్నారు.

# రెడ్డి అప్పల నాయుడు చేతుల మీదుగా గ్యాస్ సిలిండర్ల పంపిణీ



శతఘ్ని న్యూస్: ఏలూరు, ప్రధాన మంత్రి దీపం పథకంలో భాగంగా ఏలూరు నియోజకవర్గంలోని వివిధ డివిజన్లో ఉన్న 20 కుటుంబాలకు ఏలూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ రెడ్డి అప్పల నాయుడు చేతుల మీదుగా గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేయడం జరిగింది. షేక్ నజీమా, బండారు లావణ్య, వానచర్ల రత్నకుమారి, బాలి దుర్గాదేవి, షేక్ నసీమా, సింగారపు గీతా భవానీ, అంగడాల గంగమ్మ, పెద్దింటి పూజిత, గుజ్జల రమాదేవి, రౌతు కుసుమ కుమారి, బొత్స జయలక్ష్మి, మొహమ్మద్ జుహీదా బేగం, లావేటి సత్యవతి, బడిగండ్ల నళిని, యలమంచిలి కుమారి, షేక్ జైనాభీ, కుంచాల సుప్రియ, చల్లా నెమలి కుమారి, మాతంగి జ్యోతిలకు గ్యాస్ సిలిండర్లు రెడ్డి అప్పల నాయుడు అందజేశారు.

